**జోర్డాన్, ఇథియోపియా, ఒమాన్ పర్యటనకు బయలుదేరే ముందు ప్రధాన మంత్రి ప్రకటన**

డిసెంబర్ 15, 2025

నేడు, నేను హాషెమైట్ కింగ్‌డమ్ ఆఫ్ జోర్డాన్, ఫెడరల్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇథియోపియా మరియు ఒమాన్ సుల్తానేట్ దేశాలకు మూడు-దేశాల పర్యటనను ప్రారంభిస్తున్నాను, ఈ మూడు దేశాలతో భారతదేశం శతాబ్దాల నాటి పౌర సంబంధాలను, అలాగే విస్తృతమైన సమకాలీన ద్వైపాక్షిక సంబంధాలను కలిగి ఉంది.

2. మొదట, నేను గౌరవనీయులైన రాజు అబ్దుల్లా II ఇబ్న్ అల్ హుసేన్ ఆహ్వానం మేరకు జోర్డాన్‌ను సందర్శిస్తాను. మన రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ చారిత్రక పర్యటన నిర్వహించబడుతుంది. నా పర్యటన సమయంలో, నేను గౌరవనీయులైన రాజు అబ్దుల్లా II ఇబ్న్ అల్ హుసేన్, గౌరవనీయులైన శ్రీ జాఫర్ హసన్, జోర్డాన్ ప్రధాన మంత్రితో వివరణాత్మక చర్చలు జరుపుతాను మరియు గౌరవనీయులైన యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లా II తో సమావేశాల కోసం కూడా ఎదురు చూస్తున్నాను. అమ్మాన్‌లో, నేను భారతదేశం-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన సహకారాలు అందించిన శక్తివంతమైన భారతీయ సమాజాన్ని కూడా కలుసుకుంటాను.

3. అమ్మాన్ నుండి, ఇథియోపియా ప్రధాన మంత్రి గౌరవనీయులైన డాక్టర్ అబీ అహ్మద్ అలీ ఆహ్వానం మేరకు, నేను ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇథియోపియాకు నా మొదటి పర్యటనను నిర్వహిస్తాను. అడిస్ అబాబాలో ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం కూడా ఉంది. 2023 లో, భారతదేశం యొక్క G20 అధ్యక్షత సమయంలో, ఆఫ్రికన్ యూనియన్ G20 యొక్క శాశ్వత సభ్యునిగా ఆమోదించబడింది. అడిస్ అబాబాలో, నేను గౌరవనీయులైన డాక్టర్ అబీ అహ్మద్ అలీతో వివరణాత్మక చర్చలు జరుపుతాను మరియు అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రవాసులతో కుడా భేటీ అయ్యే అవకాశం ఉంటుంది. నేను పార్లమెంట్ యొక్క ఉమ్మడి సెషన్‌లో ప్రసంగించే గౌరవం పొందాను, ఇక్కడ నేను "ప్రజాస్వామ్య తల్లి" గా భారతదేశ ప్రయాణం గురించి మరియు భారతదేశం-ఇథియోపియా భాగస్వామ్యం గ్లోబల్ సౌత్‌కు అందించే విలువ గురించి నా ఆలోచనలు పంచుకోవడానికి ఎదురుచూస్తున్నాను.

4. నా ప్రయాణం చివరి దశలో, నేను ఒమాన్ సుల్తానేట్‌ను సందర్శిస్తాను. భారతదేశం మరియు ఒమాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నా పర్యటన నిర్వహించబడుతుంది. మస్కట్‌లో, నేను గౌరవనీయులైన ఒమాన్ సుల్తాన్‌తో చర్చల కోసం ఎదురుచూస్తున్నాను, మరియు మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అలాగే మా బలమైన వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాన్ని బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నాను. నేను ఒమాన్‌లోని భారతీయ ప్రవాసులని కుడా ఉద్దేశించి ప్రసంగిస్తాను, వారు దేశం యొక్క అభివృద్ధికి మరియు మన భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడ్డారు.

న్యూఢిల్లీ

డిసెంబర్ 15, 2025